క్లుప్తంగా

చెక్కులు అందజేత

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన పలువురికి ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో మెదక్‌లో సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ మేరకు చల్మెడ గ్రామానికి చెందిన పలువురికి అనారోగ్యం కారణంగా ఆస్పత్రి ఖర్చుల కోసం బొమ్మెన మల్లేశం రూ. 72 వేలు, నర్సయ్యకు రూ. 72 వేలు, తుడుం బాబుకు రూ. 32 వేలు చెక్కులను పంపిణీ చేశారు. సర్పంచ్ నర్సింహారెడ్డి, నాగరాజు, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, తదితరులు గృహలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తులను మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో నార్సింగి సర్పంచ్ ఎర్రం అశోక్, ఎంపీటీసీ సత్యనారాయణ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మైలారం బాబు, టెలీకాం బోర్డు మాజీ సభ్యుడు అంచనూరి రాజేశ్ ఉన్నారు.

పనులు నాణ్యతగా చేయాలి



పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో కొత్త చెరువు కట్ట, తూము మరమ్మతు పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులు నాణ్యతగా నిర్వహించాలని ఆయన సూచించారు. నాయకులు చిలుక గంగాధర్, చంద్రపు కొండల్‌రెడ్డి, శ్రీనివాస్, పోచమ్మల ఐలయ్య వెంట ఉన్నారు.

ప్రొసీడింగ్ కాపీ అందజేత



ప్రొసీడింగ్ కాపీ అందిస్తున్న దేవేందర్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): పట్టణంలో బీసీ సంక్షేమ భవన నిర్మాణానికి స్థలం కేటాయించడంతో మంగళవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి సంఘం సభ్యులకు ప్రొసీడింగ్ కాపీ అందజేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాపీ అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకిష్టయ్య, జిల్లా స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి దామోదరచారి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మాసాయిపేట మల్లేశం, విజయ్‌సాగర్, నరేశ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలి రండి

నర్సాపూర్: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9, 10 తేదీల్లో మహాధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నందం కోరారు. ఆయన మంగళవారం పలువురు నాయకులతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఆరోపించారు. ఈ నెల 9, 10 తేదీల్లో ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమాలు చేపట్టాలని కార్మికులను కోరారు.

అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన మన్సూర్

శివ్వంపేట(నర్సాపూర్): జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా నియమితులైన వెంకటేశ్వర్లుని మంగళవారం మెదక్‌లో జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ కలిశారు. కార్యక్రమంలో కమల, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

సామూహిక సీమంతం

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మహిళాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ ఆనందమేరీ, సూపర్‌వైజర్ సువర్ణ, ఐసీడీఎస్ సిబ్బంది, ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంధకారంలో శివయ్యగూడెం తండా

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని లచ్చిరెడ్డిగూడం పంచాయతీ శివయ్యగూడెం తండాలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ తండాకు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కొత్తపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి సరఫరా ఉంటుంది. తండాకు వచ్చేలైన్ బ్రేక్‌డౌన్‌తో మధ్యాహ్నం నుంచి విద్యుత్‌లేదని తండావాసులు తెలిపారు.

కుట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభం

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో మంగళవారం కుట్టు శిక్షణా కేంద్రాన్ని నార్సింగి ఎంపీపీ సబిత ప్రారంభించారు. జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణ, నార్సింగి సర్పంచ్ అశోక్, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



చిన్నశంకరంపేట(మెదక్): ప్రొసీడింగ్ కాపీ అందిస్తున్న ఎమ్మెల్సీ సుభాశ్‌రెడ్డి



వెల్దుర్తి(తూప్రాన్): ప్రొసీడింగ్ కాపీ అందిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మీర్జాపల్లి, గవ్వలపల్లి, గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం రెండు గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. మీర్జాపల్లిలో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు, గవ్వలపల్లిలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, మీర్జాపల్లి ఉప సర్పంచ్ పోతరాజు మనోజ్‌కుమార్, వార్డు సభ్యులు సంజీవులు, కిష్టయ్య, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని హకింపేట గ్రామానికి బీటీ రోడ్డు మంజూరైందని జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, ఆత్మకమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని వారికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో మాసాయిపేట సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, వెల్దుర్తి ఎంపీటీసీ–2 మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్: నియోజకవర్గానికి సంబంధించిన నీటి ట్యాంకర్ల అద్దె బకాయిలు రూ.8 కోట్లు సీఎం కేసీఆర్ మంజూరు చేశారని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... సుమారు మూడేళ్ల క్రితం గ్రామాల్లో వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తినప్పుడు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు అద్దె ట్యాంకర్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సరఫరా చేశారని తెలిపారు. వాటికి నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కాగా త్వరలోనే ట్యాంకర్లు పెట్టిన సర్పంచ్‌లందరికీ బిల్లులు చెల్లిస్తారన్నారు.

బియ్యం బస్తాలు పడి కూలీలకు గాయాలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): డీసీఎం పైనుంచి రేషన్ బియ్యం బస్తాలు ఎదురుగా వస్తున్న ఆటోపై పడ్డాయి. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు మహిళా కూలీలకు గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని చిట్కుల్‌లోని జోగిపేట – మెదక్ ప్రధాన రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొడిపాక గ్రామానికి చెందిన పలువురు మహిళలు అల్మాయిపేట గ్రామంలో కూలీపని చేసేందుకు వెళ్తున్నారు. అదే సమయంలో చిట్కుల్ గ్రామంలోని ఓ రేషన్ దుకాణంలో బియ్యం బస్తాలు దించి, మరో రేషన్ దుకాణంలోకి బియ్యం బస్తాలు దించేందుకు వస్తున్న డీసీఎం వస్తుంది. ఈ క్రమంలో చిటుకల్ ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్‌పై నుంచి డీసీఎం రావడంతో కుదుపులకు గురైంది. అదే సమయంలో ఆటో డీసీఎం పక్క నుంచి వెళ్లడంతో డీసీఎంలో నుంచి సుమారు 12 బస్తాలు ఆటోపై పడ్డాయి. దాంతో ఆటో డ్రైవర్ మోయిన్‌తో పాటు, దేవమ్మ, విజయ, మంజుల అనే మహిళలకు గాయాలయ్యాయి. బాధితులను చికిత్స కోసం మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై పోలీసులను కోరగా, తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.



చిట్కుల్ వద్ద డీసీఎంపై నుంచి ఆటోపై పడిన బియ్యం బస్తాలు

ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు

పెద్దశంకరంపేట(మెదక్): తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలకు ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు లభిస్తున్నాయని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట పీహెచ్‌సీకి నూతనంగా మంజూరైన 102 వాహనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ బాలరాజు, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మురళిపంతులు, వైద్యులు వికాస్, వేదశ్రీ, రజని, వైస్ఎంపీపీ లక్ష్మీరమేశ్, ఎంపీటీసీ వీణసుభాశ్‌గౌడ్, నాయకులు పున్నయ్య, సిబ్బంది సాయిలు, యాదయ్య, వేంకటేశం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పోరాటానికి సిద్ధం కావాలి

హవేళీఘనపూర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలపై చూపుతున్న వివక్షతను ఎండగడుతూ ప్రజలకు అండగా ఉండి పోరాడాల్సిన అవసరం బీజేపీ కార్యకర్తలపై ఉందని బీజేపీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానప్పగారి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రం హవేళీఘనపూర్‌లో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్రూం ఇళ్లపై బీఆర్‌ఎస్ ప్రభుత్వం చూపుతున్న వివక్షను ఎండగట్టేందుకు ఈనెల 10న జిల్లా కేంద్రం మెదక్‌లో నిర్వహించే కార్యక్రమానికి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల నవీన్, జిల్లా నాయకులు శ్రీపాల్, భిక్షపతి, వెంకట్, శ్రీనివాస్, శ్యామ్, సురేశ్, కృష్ణ, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): జిల్లాలో అర్హులందరికీ డబుల్‌బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని బీజేపీ మండల ఇన్‌చార్జ్ రమేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం కౌడిపల్లిలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 10న మెదక్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రాకేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

కౌడిపల్లి(నర్సాపూర్): బాల్యవివాహాలను అరికట్టాలని ఎస్‌ఐ శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కార్పెడ్ స్వచ్ఛంద సంస్థ, సత్యార్థి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవిత అమర్‌సింగ్, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాల్యవివాహాలు, పిల్లల అక్రమ రవాణాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ సక్రుబాయ్, మండల కోఆర్డినేటర్ మమత, దుర్గమణి, పీడీ రమేశ్, హెచ్ఎం స్వరూప, ఎస్ఎంసీ చైర్మన్ జగన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి

శివ్వంపేట(నర్సాపూర్): అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యరెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గోమారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఐసీడీఎస్ మండల సూపర్ వైజర్ సంతోష పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగిన సదస్సులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా కేంద్రాల కార్యకర్తలు ఉన్నారు.

అండగా ఉంటాం

శివ్వంపేట(నర్సాపూర్): ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శివ్వంపేటలో గుండెపోటుతో మృతి చెందిన జనార్దన్‌గౌడ్, ఇదే గ్రామానికి చెందిన రాములమ్మ అనారోగ్యంతో బాధ పడుతుంది. దీంతో మంగళవారం ఆమెను పరామర్శించారు. రత్నాపూర్ గ్రామానికి చెందిన సత్యనారాయణకు చికిత్స కోసం రూ.2 లక్షల యాభై వేల ఎల్‌ఓసీని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే



పనులను పరిశీలిస్తున్న రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): డబుల్ బెడ్రూం కోసం నిర్వహించే జిల్లా స్థాయి ధర్నాను విజయవంతం చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. చేగుంటలో కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం మెదక్‌లో ఈనెల 10న డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ కోసం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈటల రాజేందర్ హాజరవుతున్నట్లు తెలిపారు. అనంతరం రెడ్డిపల్లి బైపాస్ వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ చారీ, కోకన్వీనర్ గోవింద్, వైస్ ఎంపీపీ రాంచంద్రం, మాజీ సర్పంచ్‌లు బాలచందర్, రఘువీర్, నాయకులు గణేశ్‌రవికుమార్, భూపాల్, సంతోష్‌రెడ్డి, సాయితో పాటు పలు గ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

తండాకు భగీరథ నీరు

సాక్షి ఎఫెక్ట్

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని సీతారం తండాకు కలుషిత తాగు నీరు వస్తున్న విషయం సాక్షి దినపత్రికలో ఈ నెల 6న ×కలుషిత నీటిపై ఆందోళన×కథనం ప్రచురితమైంది. అందుకు గాను తండాకు వచ్చే భగీరథ పైప్ లైన్‌కు మరమ్మతులు చేపట్టి, నీటి పంపింగ్ కోసం మోటార్ ఏర్పాటు చేశారు. తండాకు మంగళవారం భగీరథ నీరు వచ్చేలా చర్యలు చేపట్టామని మిషన్ భగీరథ డీఈ ప్రవీణ్ అన్నారు. రక్షిత వాటర్ ట్యాంకును శుభ్రం చేసి అనంతరం భగీరథ నీరు నింపుతామన్నారు.

‘గృహలక్ష్మి’ దరఖాస్తులు తీసుకోవడం లేదు

నర్సాపూర్: గృహలక్ష్మి దరఖాస్తులను ఏ శాఖ అధికారులు తీసుకోవడం లేదని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన పలువురు దరఖాస్తుదారులు మంగళవారం తమ దరఖాస్తుఫారాలు తీసుకొని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా దరఖాస్తు ఫారాలు తీసుకోమని సిబ్బంది చెప్పారని కృష్ణ, మల్లేశ్, నర్సింలు, సాయిలు తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దరఖాస్తు ఫారాలతో మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వెళ్లే అక్కడ కూడా దరఖాస్తులు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం గృహలక్ష్మి కింద ఇచ్చే ఇళ్ల కోసం దరఖాస్తులు ఎవరికి ఇవ్వాలో తెలియడం లేదన్నారు. మీ సేవలో సైతం దరఖాస్తులు ఆన్‌లైన్ కావడం లేదన్నారు. ఈ విషయమై మండల ఆర్‌ఐ ఫైజల్‌ను వివరణ కోరగా.. తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు లేనందున దరఖాస్తులు తీసుకోవడం లేదన్నారు. మండల పరిషత్ అధికారి శ్రీనివాస్‌ను ఈ విషయమై వివరణ కోరగా.. ఇంకా తమకు జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదని, అప్పటి వరకు తాము ఏ దరఖాస్తులు తీసుకోమని వివరించారు.



ఆవేదన వ్యక్తం చేస్తున్న రాంచంద్రాపూర్ గ్రామస్తులు

ఇంటర్నెట్‌పై అవగాహన

నర్సాపూర్: ఇంటర్నెట్‌పై అందరూ అవగాహన కల్గి ఉండాలని బీవీ రాజు ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ సంజయ్‌దూబె అన్నారు. కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నుంచి తమ కాలేజీకి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) ప్రాజెక్టు మంజూరు అయిందన్నారు. అందులో భాగంగా పలు పాఠశాలల విద్యార్థులకు ఇంటర్నెట్‌పై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. మంగళవారం పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఐఓటీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్, సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో కాలేజీ ఇన్వెస్టిగేటర్ దశరథరామయ్య, ఇతర ప్రొఫెసర్లు భీమా, జ్యోత్స్న, సరిత, స్నేహ, రాకేశ్, పాఠశాల హెడ్మాస్టర్ విఠల్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమాన్ని కాలేజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, మేనేజర్ బాపిరాజు సహకారంతో చేపట్టామని ఇన్వెస్టిగేటర్ తెలిపారు.



ఐఓటీపై అవగాహన కల్పిస్తున్న బీవీ ఆర్ఐటీ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు

ఆరోగ్య కేంద్రం ప్రహరీ పనులు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్

అల్లాదుర్గం(మెదక్): నాసిరకంగా మరమ్మతు పనులు అనే శీర్షికతో మంగళవారం సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీంతో ఈ వార్తకు స్పందించిన కాంట్రాక్టర్ ప్రహరీ పనులు ప్రారంభించారు. పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడలేదని, నాణ్యత లేని రాళ్ల డస్ట్ వినియోగంతోనే బెస్మెంట్ పనులు చేపడుతున్నట్లు స్థానికులు చెప్పారు. నాసిరకం పనులు చేపడితే అధికారులు ఎందుకు పర్యవేక్షించడం లేదనే ఆరోపణలున్నాయి. కొంత ఇసుక, డస్టు కలిపి పనులు చేయాలని అధికారులు చెబుతున్నా.. కాంట్రాక్టర్ మాత్రం కేవలం రాళ్ల డస్ట్‌ను వాడుతున్నారని ప్రజలు తెలిపారు.



అల్లాదుర్గం ఆరోగ్య కేంద్రం ప్రహరీ పనులు ప్రారంభిస్తున్న కాంట్రాక్టర్

ఎంపీడీఓ కార్యాలయం ఆవరణ శుభ్రం

సాక్షి ఎఫెక్ట్

వెల్దుర్తి(తూప్రాన్): స్వచ్ఛతపై పట్టింపేది అనే కథనం సాక్షిలో ప్రచురితమైంది. దీంతో ఎంపీడీఓ కార్యాలయం చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలపై సంబంధిత అధికారులు స్పందించారు. కార్యాలయం చుట్టుపక్కల పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తా చెదారాన్ని తొలగించారు. గ్రామాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పలువురు సూచించారు.



పిచ్చిమొక్కలు తొలగించిన తర్వాత ఇలా...

గుంతలు పూడ్చండి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకట్‌గోపాల్

నర్సాపూర్: నల్లా గుంతలు ఉండొద్దని, ఉన్నా వాటిని పూడ్చాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ ప్రజలను కోరారు. ఆయన మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణ పనులు, పారిశుధ్య పనులు పరిశీలించారు. నాల్గవ వార్డులో సీసీరోడ్డు నిర్మిస్తున్న ఏరియాలో పర్యటించి నల్ల గుంతలు పూడ్చాలని గుంతలున్న ఇళ్ల యజమానులకు సూచించారు. అలాగే సీసీ రోడ్డు పనులు పరిశీలించి నాణ్యతగా చేపట్టాలని ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం డంపింగ్ యార్డు వద్ద కొనసాగుతున్న నిర్మాణ పనులను మున్సిపల్ ఏఈ కృష్ణయ్యతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్ యాదగిరి ఉన్నారు.

‘ఆత్మహత్యల నివారణలో ప్రభుత్వం విఫలం’

వెల్దుర్తి(తూప్రాన్): రాష్ట్రంలో ఆత్మహత్యలు నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాలి అనిల్ కుమార్ విమర్శించారు. మండల కేంద్రం మాసాయిపేటలో వారం రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న దంపతులు హేమలత, మహేశ్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనాథలుగా మారిన ముగ్గురు చిన్నారులకు ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ తరఫున ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి, వెల్దుర్తి మండలాధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, మహేందర్ గౌడ్, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీగా ఖాసీంపూర్

నిజాంపేట(మెదక్): మండలంలోని రజాక్‌పల్లి గ్రామంలోని ఖాసీంపూర్‌ను నూతన గ్రామ పంచాయతీగా ప్రకటించారు. దీంతో మంగళవారం గ్రామస్తులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ మేరకు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్‌లు కొండల్ రెడ్డి, బాపురెడ్డి, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయండి**

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి, కోమటిపల్లి తండా, రామాయంపేట తండాలను కలుపుతూ ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, తండావాసులు ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు మంగళవారం ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేశారు. దామరచెరువు సర్పంచ్ శివప్రసాదరావు, బీఆర్‌ఎస్ నాయకులు అక్షయ్, సురేశ్ నాయక్, తదితరులున్నారు.

◆ **అంత్యక్రియల్లో ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో మృతి చెందిన ముగ్గురి అంత్యక్రియల్లో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు పాల్గొని నివాళులర్పించారు. చేగుంటకు చెందిన మాజీ సర్పంచ్ రామనాథశర్మ, మురాడి రాములు, గొల్ల మల్లమ్మ మృతి చెందగా, వారి కుటుంబీకులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు భూపాల్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఎంజేపీ గురుకులం తనిఖీ**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి వద్ద గల ఎంజేపీ (మహాత్మ జ్యోతిబాపూలే) బీసీ గురుకుల పాఠశాలను మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్‌సీఓ ప్రభాకర్ తనిఖీ చేశారు.

గురుకుల డిగ్రీలో స్పాట్ అడ్మిషన్లు..

తునికి వద్ద గల బీసీ డిగ్రీ బాలుర కళాశాలలో మరో రెండు రోజుల వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని ఆర్‌సీఓ ప్రభాకర్ చెప్పారు. బీఎస్సీ బీజేడీసీ, బీకాం కంప్యూటర్స్, బీఏ కోర్సులు ఉండగా ఇప్పటివరకు 42 మంది అడ్మిషన్లు పొందినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ శివప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **పెద్దశివునూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ**

చేగుంట(తూప్రాన్): మండలంలోని పెద్దశివునూర్‌లో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండలాధ్యక్షుడు నవీన్ తెలిపారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా నాగరాజు, ఉపాధ్యక్షుడిగా సిద్ధిరాములు, కార్యదర్శిగా కుమార్, మహిళా అధ్యక్షురాలిగా యాదమ్మలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

◆ **ప్రమాదంలో యువకుడికి గాయాలు**

కొల్చారం(నర్సాపూర్): బైక్ అదుపుతప్పి యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారు – మెదక్ నర్సాపూర్ జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. కొల్చారం పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. చిన్నఘనపూర్‌కు చెందిన దూదేకుల నజీర్ మెదక్ నుంచి తన బైక్‌పై స్వగ్రామానికి తిరిగి వెళ్తున్నాడు. పోతంశెట్టిపల్లి చౌరస్తా ఏడుపాయలకు వెళ్లేదారి వద్దకు రాగానే ముందు నుంచి ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళ్లడం ఒక్కసారిగా గమనించిన నజీర్ అతన్ని తప్పించుకోబోయే క్రమంలో అదుపుతప్పి రోడ్డుపై పడ్డట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో నజీర్ తలకు తీవ్ర గాయాలై, రక్త స్రావం కావడంతో చికిత్స కోసం మెదక్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం నజీర్ పరిస్థితి విషమంగా ఉందని , మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదుకు తరలించారని అన్నారు.

◆ **పరామర్శ**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని పాంపల్లి గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ రాయగిరి తండ్రి సత్తయ్య ఇటీవల మృతి చెందడంతో అతని కుటుంబాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరామర్శించారు. దీంతో పాటు ధర్మాసాగర్ గ్రామానికి చెందిన మైనొద్దీన్, వెంకట్రావ్‌పేట గ్రామానికి చెందిన దొంతుల నర్సమ్మ, దుర్గమ్మ, మృతి చెందడంతో ఆయా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

◆ **ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం**

పాపన్నపేట(మెదక్): ప్రభుత్వాలు మారుతున్నా.. ముదిరాజ్‌ల స్థితిగతులు మారడం లేదని ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ అన్నారు. పాపన్నపేటలో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మాజీ ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, ఏడుపాయల డైరెక్టర్లను సన్మానించారు. కిష్టయ్య, సత్యరాయణ, నర్సింలు, దురగయ్య, ఆశయ్య పాల్గొన్నారు.

◆ **గృహలక్ష్మి కోసం వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు**

శివ్వంపేట(నర్సాపూర్): సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని వాట్సాప్ గ్రూపుల్లో పలువురు పోస్టులు పెట్టారు. దీంతో అందుకు సంబంధించి దరఖాస్తు ఫామ్‌లను డౌన్‌లోడ్ చేసుకొని దరఖాస్తు చేసుకున్నారు. చాలా మంది ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో తెలియక అయోమయానికి గురయ్యారు. గృహలక్ష్మి పథకానికి సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని ఎంపీడీఓ నవీన్‌కుమార్ అన్నారు.

◆ **రేపే ఆఖరు**

అల్లాదుర్గం(మెదక్): ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి ఈ నెల 10 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సొంత స్థలం ఉన్నట్‌లెత్తై సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలు ఈ పథకానికి అర్హులని తెలిపారు.

◆ **శివాయిపల్లి ఉపసర్పంచ్ మృతి**

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని శివాయిపల్లి గ్రామ ఉపసర్పంచ్ కె.బాగయ్య(60) మృతి తీరనిలోటని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం బాగయ్య మృత దేహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళిపంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, సర్పంచ్ నరేశ్, కో ఆప్షన్ సభ్యులు యాదుల్ హుస్సేన్, నాయకులు తదితరులున్నారు.

◆ **గద్దర్‌కు నివాళి**

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో మంగళవారం నూతన బస్టాండ్ సమీపంలో ఉపసర్పంచ్ బాబు ఆధ్వర్యంలో ప్రజాకవి గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు నాగరాజు, లచ్చపేట రాములు గౌడ్, సిద్ధరాంరెడ్డి, చంద్రయ్య, బిజ్జ సంపత్, ఆముద రాజు, అబ్దుల్ పాషా, నగేశ్, ఎల్లం, షాదుల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.